సాహితీ ... (సండే వారుతో పాటు)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్ డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-11-2025,శనివారం



## కర్నూలు బస్సు ప్రమాదంపై దర్యాప్తులో కీలక పురోగతి

.లగేజీ క్యాబిన్ లో 400కు పైగా మొబైల్ ఫోన్లు ఉన్న పార్సిల్ ఉంది

.మంటలు ఆ పార్సిల్‌కు అంటుకుని, ఫోన్లలోని బ్యాటరీలు ఒక్కసారిగా పేలిపోయాయి.

**కర్నూలు, అక్టోబర్25:**కర్నూలుజిల్లా చిన్నటేకూరు సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని దుఃఖంలో ముంచేసింది.అయితే ఈ ఘటనకు సంబంధించిన విచారణలో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి.వందల మొబైల్ ఫోన్లు ఒక్కసారిగా పేలడం వల్లే మంటలు తీవ్రరూపం దాల్చి,భారీ ప్రాణనష్టం సంభవించిందని ఫోరెన్సిక్ బృందాలు ప్రాథమికంగా నిర్ధారించాయి.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి,ప్రమాదానికి గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.కావేరి ట్రావెల్స్ కు చెందిన బస్సు ఓ బైక్‌ను ఢీకొట్టింది.ఈ క్రమంలో బైక్ ఆయిల్ ట్యాంక్ మూత ఊడిపోయి పెట్రోల్ కారడం మొదలైంది.అదే సమయంలో బస్సు కింద ఇరుక్కుపోయిన బైక్‌ను కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో ఘర్షణతలెత్తి నిప్పురవ్వలు చెలరేగాయి.ఆ నిప్పురవ్వలు లీకైన పెట్రోల్‌కు అంటుకోవడంతో మంటలు చెలరేగాయి.అయితే,తొలుత ఈ మంటలు బస్సు లగేజీ క్యాబిన్‌కు వ్యాపించాయి.ఆ క్యాబిన్‌లో 400కు పైగా మొబైల్ ఫోన్లు ఉన్న పార్సిల్ ఉందని అధికారులు గుర్తించారు.మంటలు ఆ పార్సిల్‌కు అంటుకుని,ఫోన్లలోని బ్యాటరీలు ఒక్కసారిగా పేలిపోయాయి.బస్సు ముందు భాగంలోని సీట్లు,బెర్తుల్లో దీంతో క్షణాల్లో మంటలు ఉవ్వెత్తున ఎగసిపడి లగేజీ క్యాబిన్ పైనున్న ప్రయాణికుల కంపార్ట్‌మెంట్‌కు వ్యాపించాయి.ఈఘటనలో బస్సు ముందు భాగంలోనిసీట్లు,బెర్తుల్లోఉన్నప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఫోరెన్సిక్ బృందాలు సేకరించిన ఆధారాలతో పోలీసులు ప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తును ముమ్మరం చేశారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం

## .ఏపీవైపు దూసుకొస్తున్న తుఫాన్

.తుఫాన్ ప్రభావం ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ, మధ్య తీర ప్రాంతాలపై ఉంటుందని అంచనా.

.ముఖ్యంగా .తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

. గాలులు గంటకు 60 నుండి 90 కిమీ వేగంతో పీల్చే అవకాశముంది.

.సోషల్ మీడియాలోని వదంతులు నమ్మవద్దని తెలిపింది.



ఇప్పటికే ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా,ఆపై తుఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఈ తుఫాన్‌ను భారత వాతావరణ శాఖ మొంథా”గా నామకరణం చేసింది.ఈ పేరును థాయ్‌లాండ్ సూచించింది.రాబోయే నాలుగు రోజులు ఈ తుఫాన్ దిశ,వేగం,ప్రభావం పరంగా అత్యంత కీలకమని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ తీర జిల్లాలకు ముప్పుతుఫాన్ ప్రభావం ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ,మధ్య తీర ప్రాంతాలపై ఉంటుందని అంచనా.ముఖ్యంగా తిరుపతి,నెల్లూరు,ప్రకాశం,బాపట్ల,గుంటూరు,కృష్ణా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తుఫాన్ కేంద్రానికి దగ్గర ప్రాంతాలు గాలులు గంటకు 60 నుండి 90 కిమీ వేగంతో పీల్చే అవకాశముంది.సముద్ర తీర ప్రాంతాల్లో అలలు తీవ్రంగా ఉప్పొంగే ప్రమాదం ఉంది.తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలితీర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా లోతట్టు గ్రామాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు.పల్లపు ప్రాంతాలు,నదీ తీరాలు,బీచ్ ప్రాంతాల్లోకి వెళ్లకుండా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.బంగాళాఖాతం లో అల్పపీడనం రేపటికి ఆగ్నేయ, దాని ప్రక్కనే ఉన్న మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడుతుంది. సోమవారంకు ఇది తుపానుగా ఇంటెన్సీ పై అవుతుంది. ప్రజలు రానున్న నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండాలి.ఈ ప్రభావంతో ఇవాళ కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.బంగాళాఖాతంలో అల్పపీడనం సోమవారంకు తుఫాన్‌గా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ,కృష్ణా,బాపట్ల,ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది అని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.బంగాళాఖాతంలో అల్పపీడనం సోమవారంకు తుఫాన్‌గా బలపడనుండటంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది.బంగాళాఖాతంలో అల్పపీడనం తుపానుగా బలపడనున్న నేపథ్యంలో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, ఈడీ దీపక్, అధికారులతో సమీక్షలో పాల్గొన్నారు.అత్యంత భారీ వర్ష సూచన ఉందని అల్పపీడనం నైరుతి,పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సోమవారంకు తుపానుగా బలపడుతుందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.రాష్ట్రానికి శనివారంభారీ,ఆదివారం అతిభారీ.సోమ,మంగళవారాల్లో అత్యంతభారీ వర్ష సూచన ఉందని వివరించారు.తుఫాన్ తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలని అలెర్ట్ చేయాలని

>>2

## జాయింట్ కలెక్టర్ పోస్టు రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్, అక్టోబర్25:** తెలంగాణలో పరిపాలనా వ్యవస్థలో మరోకీలక సంస్కరణ చోటుచేసుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అటవీ భూములకు సంబంధించిన వివాదాలను వేగంగా,పారదర్శకంగా పరిష్కరించేదిశగా నిర్ణయాత్మక అడుగువేసింది.గతంలో అటవీ భూవివాదాలకు సంబందించిన వ్యవహారాల్లో జాయింట్‌కలెక్టర్ బాధ్యతలునిర్వర్తించేవారు. అయితే ఈవ్యవస్థలో ఆలస్యం,స్పష్టతలేమి,పరిపాలనా సమన్వయంలో సమస్యలు ఉన్నాయని ప్రభుత్వంగుర్తించింది.నిమిత్తం జాయింట్ కలెక్టర్ పోస్టును రద్దు చేసి,ఇకపై జిల్లా అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్నిజిల్లాల అదనపు కలెక్టర్లకు ఈనూతన బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.1967అటవీ చట్టం,1927నాటి చట్టాలప్రకారం అదనపు కలెక్టర్లకు ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.ఈమార్పుతో పాలనలో జవాబుదారీతనం పెరిగి, అటవీ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని భావిస్తోంది.ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు అటవీ భూముల హక్కులను నిర్ధారించడం,అటవీ ప్రాంతాల సరిహద్దులనుగుర్తించడం వంటి కీలక విధులు నిర్వర్తిస్తారు.భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ ప్రక్రియలను పూర్తి చేయడం వీరిబాధ్యత.ఈకొత్త అధికారాల కింద,అటవీ భూములకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించడం,అవకతవకలపై విచారణ జరపడం, చట్టపరమైన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు.విధి నిర్వహణలో భాగంగా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అధికారం కూడా వీరికి ఉంటుంది.ఈ మొత్తం ప్రక్రియను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షిస్తారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు సూచనలు అందాయి.అయితే,ఈ కొత్త అటవీ బాధ్యతలతో పాటు అదనపు కలెక్టర్లు తమ సాధారణ పరిపాలనా విధులను కూడా యధావిధిగా కొనసాగించాల్సి ఉంటుంది.జిల్లా కలెక్టర్‌కు సహాయకులుగా రెవెన్యూ,భూ కేటాయింపులు,పౌర సరఫరాలు,భూభారతి వంటి అంశాలను పర్యవేక్షించడంతో పాటు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు,పురపాలక సంఘాల అభివృద్ధి ప్రణాళికలను కూడా వీరే చూస్తారు.పచ్చదనం,పరిశుభ్రత వంటి ప్రత్యేక కార్యక్రమాల అమలు,ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ వీరి విధుల్లో భాగంగా ఉంటాయి.

## ఆంధ్రా-తెలంగాణ అప్పుల సంక్షోభం



**హైదరాబాద్, అక్టోబర్25:**కేంద్ర గణాంకాల ప్రకారం,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలప్రజలు దేశంలో అత్యధికంగా అప్పుల భారంతో బాధపడుతున్నారు. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ 202021 లెక్కల ప్రకారం విడుదల చేసిన తాజా నివేదికలో,ఏపీలో 43.7,తెలంగాణలో 37.2 మంది అప్పులపై ఆధారపడినట్లు తేలింది.ఈ రెండు రాష్ట్రాలు దేశంలో అప్పుల భారం ఎక్కువగా ఉన్న తొలిస్థానాల్లో నిలిచాయి.అయితే,ఫైనాన్షియల్ ఇన్క్లూజన్లో ఏపీ92.3తో రెండో స్థానంలో,కర్ణాటక 95.9తో మొదటి స్థానంలో ఉంది.తెలంగాణలో 86.5మంది మాత్రమే ఫై నాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలోకి చేరారు.ఈవిధంగా,దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉంది.సామాజిక వర్గాల మరియు కుటుంబాల ప్రభావంసామాజిక వర్గాలవారీగా పరిశీలిస్తే,ఓబీసీలులో 16.6మంది అప్పుల ఊబిలో ఉంటే, గిరిజనులులో 11 మాత్రమే అప్పుల భారం తేలిందని నివేదిక పేర్కొంది.కుటుంబం పెద్దదైనా,చిన్నదైనా అప్పుల భారం వేరుగా ఉంటుంది.చిన్న కుటుంబాలు ఎక్కువ అప్పుల భారం మోస్తున్నాయి,పెద్దకుటుంబాలపై అప్పుల ప్రభావం తక్కువగాఉంది.దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 92.1 మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 31.8మంది అప్పుల ఊబిలో చిక్కుకున్నారు.ఈశాన్య రాష్ట్రాల్లో పరిస్థితి తక్కువ,80.2మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా,7.4మందికే అప్పుల భారం ఉంది.అంతేకాక,మతపరంగా పరిశీలిస్తే హిందువులు 88.1, ముస్లింలు 80.8మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్‌లో ఉన్నాయి.ఈగణాంకాలు చూపిస్తున్నాయి,రాష్ట్రంలో చిన్నకుటుంబాలు,కొన్ని సామాజికవర్గాలు ఎక్కువ అప్పుల భారం మోస్తున్నాయి.సామాజిక వర్గాలు,కుటుంబ పరిమాణం ఆధారంగా అప్పుల భారంలో తేడాలు సర్వేలోని గణాంకాలప్రకారం,ఓబీసీ వర్గానికి చెందిన 16.6 మంది అప్పుల బారిన పడ్డారు.గిరిజన సమాజంలో ఈశాతం 11మాత్రమే ఉండటంతో కొంత తక్కువగాఉంది.కుటుంబ పరిమాణం పరంగా కూడా ఆసక్తికరమైన విషయాలు బయటపడ్డాయి చిన్న కుటుంబాలపై అప్పుల ఒత్తిడి ఎక్కువగా ఉండగా,పెద్ద కుటుంబాల్లో ఆ భారం తక్కువగా ఉందని వివరించింది.అలాగే,మతపరంగా చూస్తే హిందువులలో 88.1,ముస్లింలలో 80.8మంది ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నారని గణాంకాలు వెల్లడించాయి. మొత్తంగా చూస్తే,ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ప్రజలు బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నా,అప్పుల భారంతో గణనీయంగా ఈ నివేదిక స్పష్టం చేసింది.

## సుంకాలపై ట్రంప్ బెదిరింపులు భారత్ ఎవరికీ తలొగ్గదు



**న్యూఢిల్లీ, అక్టోబర్25:** అమెరికా-భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్‌గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు.వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ ఎవరికీ తలొగ్గదని,తొందరపాటు నిర్ణయాలు తీసుకోదనిఆయనస్పష్టంచేశారు.జర్మనీ రాజధాని బెర్లిన్‌లో జరిగిన ప్రపంచ దేశాల ఉన్నతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ,అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి భారత్ అనేక వ్యూహాత్మక విధానాలను అనుసరిస్తోందని అన్నారు.వాణిజ్య ఒప్పందాలకు భారత్ కట్టుబడి వుంది కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచ దేశాల మధ్య ఏర్పడిన అంతరాయాల నేపథ్యంలో,2021లో భారతదేశ వాణిజ్య విధానంలో మార్పు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధిచెందిన దేశంగామారాలంటే ఒంటరిగా ఉండకూడదని,ఇతర దేశాలతో విశ్వసనీయ సంబంధాల ను కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.అందులో భాగంగానే అభివృద్ధి చెందినదేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకుంటున్నామని తెలిపారు.దీని ద్వారా సాంకేతికత, పెట్టుబడులు,అంతర్జాతీయ మార్కెట్లు వంటి ప్రయోజనాలు ఉంటాయని అన్నారు.భారత్ వాణిజ్య ఒప్పందాలకు కట్టుబడి ఉంటుందని,కానీ ఒత్తిడితో మాత్రం చర్చలు జరపదని స్పష్టంచేశారు.ఒక రాజకీయ నాయకుడు మరియు క్యాబినెట్ మంత్రి,వస్త్రశాఖ,వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి మరి వినియోగదారుల వ్యవహారాలు,ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రివంటి శాఖలను కలిగి ఉన్నారు.

## ఉద్యోగాలను భర్తీ చేయాలంటూ బాకీ కార్డును ఆవిష్కరించిన హరీష్ రావు




**హైదరాబాద్, అక్టోబర్25:**ఉద్యోగ భర్తీపై నిరుద్యోగ జేఏసీ డిమాండ్ తెలంగాణలో నిరుద్యోగ జేఏసీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యోగాల భర్తీ చేయాలని కోరింది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీని వెంటనే ప్రారంభించాలి అని వారు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేత టీ. హరీశ్ రావు హైదరాబాద్‌లోని జలవిహార్‌లో నిరుద్యోగ బాకీ కార్డును ఆవిష్కరించారు.హరీశ్ రావు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసగించి హామీలను నెరవేర్చలేకపోయిందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నిరంగాల్లో విఫలమయ్యారని ఆయనమండిపడ్డారు.రాజకీయ విమర్శల తాకిడి ఇక మరోవైపు, కాంగ్రెస్ నేతలు నిరుద్యోగులను బీఆర్ఎస్ వలలో పడొద్దని,తప్పుడు ప్రచారాలకు లోనుకావద్దని సూచిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై నిరుద్యోగుల ఆందోళనను రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఉపయోగించుకుంటోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.రాజకీయ వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో,ఉద్యోగ భర్తీ అంశం మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో కేంద్రబిందువుగా మారింది.

## మున్సిపాలిటీ అభివృద్ధికి భారీ నిధుల ను కేటాయించిన ప్రభుత్వం



**హైదరాబాద్, అక్టోబర్25:** తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు,కార్పొరేషన్ల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం సానుకూలనిర్ణయం తీసుకుంది.పట్టణ ప్రాంతాలలోని మౌలికవసతులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందించేందుకు భారీ స్థాయిలో నిధులను విడుదల చేసింది. రేవంత్ రెడ్డి సర్కార్ రూ.2,780 కోట్లను మున్సిపల్ సంస్థల అభివృద్ధి కోసంకేటాయించడం రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. ఈనిధులతో మొత్తం2,432 అభివృద్ధి పనులను చేపట్టనున్నారు.వీటిలో రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,స్ట్రీట్ లైట్స్ ,తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు ప్రధాన ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన ఈ ఆర్థిక సాయం పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడమే ముఖ్య లక్ష్యంగా ఉంది.ఈ నిధుల కేటాయింపులో ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు,అలాగే విలీన గ్రామాలు కలిగిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది. ముఖ్యంగా వేగంగా పట్టణీకరణ జరుగుతున్న ప్రాంతాల్లో అభివృద్ధి పనులు అత్యవసరం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఈ నిధుల కేటాయింపులో ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, అలాగేవిలీన గ్రామాలు కలిగిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది.ముఖ్యంగా వేగంగా పట్టణీకరణ జరుగుతున్న ప్రాంతాల్లో అభివృద్ధి పనులు అత్యవసరం కావడంతో

>>2

## .ఏపీవైపు దూసుకొస్తున్న తుఫాన్

>> ఆదేశించారు.ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని.తుఫాన్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు,ప్రజలకు తెలియజేయాలని సూచించారు.సహాయక చర్యలకు,బృందాలు పంపించాలని హోంమంత్రి అనిత సూచించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం మరింత అలెర్ట్‌గా ఉండాలని.కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి 24/7 కొనసాగించాలన్నారు.సోషల్ మీడియాలోని వదంతులు నమ్మవద్దనిసోషల్ మీడియాలోని వదంతులు నమ్మవద్దని.విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112,1070,18004250101 సంప్రదించాలన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇళ్లలల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలని.ఎక్కడిక్కడ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి మంచి ఆహారం అందించాలన్నారు.విరిగిన చెట్లు తొలగించడం,విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులువెంటనే జరిగేలా ఉండాలని.బలమైన ఈదురుగాలుల వీచేప్పుడుచెట్లు,హోర్డింగ్స్ వద్ద ఉండొద్దని. భారీవర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి భారీ నిధుల ను కేటాయించిన ప్రభుత్వం

>> ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.కొత్త మున్సిపాలిటీలు రూ. 15 కోట్లు విలీన గ్రామాలతో ఉన్న మున్సిపాలిటీలు రూ.20 కోట్లు పాత మున్సిపాలిటీలు రూ.15 కోట్లు కొత్త కార్పొరేషన్లు రూ.30 కోట్లు 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని గడువు తెలంగాణ రైజింగ్ విజన్ 2027లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌కు బయట ఉన్న పట్టణాలు,గ్రోత్ హబ్‌లుగా మార్చడానికి ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రాంతాల్లో వేగవంతమైన పట్టణీకరణ, పెరుగుతున్న జనాభా డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని పనులను చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.నిధులనుతక్షణమే విడుదల చేయాలని,ఆలస్యం లేకుండా టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.అయితే ఈ నిధుల కేటాయింపు నుంచి గ్రేటర్ హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీని మినహాయించారు.ఈ పనులన్నింటినీ 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు.మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించనున్నారు విడుదలైన నిధులను పట్టణ ప్రాంతాల్లోని కీలక మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించనున్నారు.వాటిలో ప్రధానంగా..పట్టణాల్లో రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపార్కులు,కల్వర్టుల నిర్మాణం,డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రాంతాల్లో నివసించేవారికి ప్రాథమిక సదుపాయాలఏర్పాటుకు,నిధులు కేటాయించారు.మున్సిపల్ శాఖ ఈ నిధుల వినియోగానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రాధాన్యత క్రమంలో రూపొందిస్తోంది.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్టణ ప్రాంతాల అభివృద్ధికి,ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నారు.

## అంతమంది వృత్తి కి కారణంమైన డ్రైవర్ ఇతనే



**కర్నూలు,అక్టోబర్25:**ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు వద్ద ఇటీవల జరిగినఘోరబస్సు ప్రమాదం,డ్రైవర్ నిర్లక్ష్యం మరియు రవాణాశాఖలో ఉన్న లోపాలను మరోసారి బయటపెట్టింది.అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా శుక్రవారం తెల్లవారు జామున జరిగిన ఈ దుర్ఘటనలో 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహన మయ్యారు.ప్రమాదానికి కారణమైన ఈ బస్సును పల్నాడు జిల్లా ఒప్పిచర్లకు చెందిన మిరియాల లక్ష్మయ్య నడిపాడు.ఐదవతరగతి చదువే,నకిలీ టెన్త్ సర్టిఫికెట్‌సాధారణంగా హెవీమోటార్ వెహికల్ లైసెన్స్ పొందాలంటే,అభ్యర్థి కనీసం8వ తరగతి వరకు చదివి ఉండాలి.కానీ,డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య కేవలం 5వతరగతి వరకే చదువుకున్నట్లు దర్యాప్తులో తేలింది.ఈ నిబంధనను తప్పించుకోవడానికి,లక్ష్మయ్య 10వ తరగతి నకిలీ సర్టిఫికెట్లను ఉపయోగించి లైసెన్స్ పొందినట్లు అధికారులు గుర్తించారు. ఈ విషయం రవాణా శాఖలో లైసెన్సుల జారీ ప్రక్రియలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతోంది. నకిలీ సర్టిఫికెట్‌తో లైసెన్స్ ఇచ్చిన అధికారుల పాత్రపైనా విచారణ జరిగే అవకాశం ఉంది.గతంలోనూ ప్రమాదంలక్ష్మయ్య నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరగడం ఇది మొదటిసారి కాదు.గతంలో 2014లోనూ లారీ నడుపుతూ లక్ష్మయ్య యాక్సిడెంట్ చేశాడు. ఆ ఘటనలో లారీక్లీనర్ చనిపోయినట్లు అధికారులు తెలిపారు.అలాంటి వ్యక్తికి హెవీ మోటార్ వెహికల్ లైసెన్స్ ఎలా లభించింది,రవాణా శాఖ అధికారులు ఏవిధంగా పరిశీలన జరిపారన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.ఈ ఘటనపై విచారణ వేగవంతమైంది.

## అంతులేని ఆమె వేదన.. భర్త కూతురు కోల్పోయిన విషాదం



**కర్నూలు,అక్టోబర్25:**కర్నూలు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది.అయితే,గన్నమనేని ధాత్రి కుటుంబం అనుభవిస్తున్న వేదన మాత్రం మాటల్లో చెప్పలేనిది. గన్నమనేని ధాత్రి తల్లి వాణి ఆవేదన స్థానికులను కంటతడి పెట్టిస్తోంది. రెండేళ్ల కిందట అనారోగ్యంతో భర్త మరణించగా.ఇప్పుడు ఉన్న ఏకైక కూతురు కూడా శాశ్వతంగా దూరమైంది.రెండేళ్ల వ్యవధిలోనే భర్త మరణంతో దిక్కుతోచక విలవిలలాడుతున్న ఆ తల్లి బాధ వర్ణనాతీతం.యద్దనపూడి మండలం పూనురూకు చెందిన గన్నమనేని భానుప్రకాష్ వాణి దంపతులకు ధాత్రి ఏకైక సంతానం. భానుప్రకాష్ గుంటూరులోని ఓ ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేసేవారు.ధాత్రి బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం అయితే రెండేళ్ల కిందట అనారోగ్య సమస్యలతో ఆయన మరణించడంతో భార్య, బిడ్డ ఒంటరయ్యారు.భర్తమరణం అనంతరం వాణి ఇంకొల్లు మండలం పూసపాడులోని తల్లి సూర్యకుమారి వద్ద ఉంటోంది.మరోవైపు ధాత్రి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగంచేస్తూ తల్లికిఅండగా నిలుస్తోంది.కూతురు సెటిల్ అవడంతో ఇక ఆమెకు పెళ్లి చేయాలని మంచి సంబంధాల కోసం చూస్తున్నారు వాణి.కానీ,ఇంతలోనే బస్సు ప్రమాదం ఆ తల్లి ఆశలను సమాధి చేసింది.బస్సు ప్రమాదంలో ధాత్రి కాలి బూడిదైపోయింది. కూతురి చివరి చూపుకు కూడా నోచుకోలేకపోవడంతో తల్లి వాణి గుండెపగిలేలా రోదిస్తున్నారు.

## కొత్త మోసాలపై యూజర్లకు హెచ్చరిక




**హైదరాబాద్,అక్టోబర్25:** వాట్సాప్ యూజర్లు జాగ్రత్తగా ఉండాలని యాప్ తాజాగా హెచ్చరించింది.కొత్తరకమైన స్కామ్‌లో మోసగాళ్లు యూజర్ల డేటాను దొంగిలించి డబ్బు కాజేస్తున్నారు.ఈ స్కామ్ ముఖ్యంగా వాట్సాప్‌లో నమ్మదగిన వ్యక్తుల పేరుతో సందేశాలు పంపడం ద్వారా జరిగిపోతుంది.స్కామ్ ఇలా జరుగుతుంది:గుర్తు తెలియని వ్యక్తులు వాట్సాప్‌లో మెసేజ్ పంపుతారు.మెసేజ్‌లో ఎమర్జెన్సీ లేదా తక్షణ చర్య అవసరమని చెప్పి, బంధువుల లేదా స్నేహితుల పేర్లను వాడిను భయపెడతారు.ఆ తర్వాత లింక్ క్లిక్ చేయమని,క్రెడిట్/డెబిట్ కార్డ్ వివరాలు ఎంటర్ చేయమని,లేక డబ్బు పంపమని అడుగుతారు.యూజర్ ఈ సూచనలు పాటిస్తే, పూర్తి మోసం జరుగుతుంది.జాగ్రత్తలు మరియు సురక్షితంగా ఉండే మార్గాలు గుర్తు తెలియని వ్యక్తులకు,పాస్‌వర్డ్,వంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దు.వాట్సాప్‌లో టూస్టెప్ వెరిఫికేషన్ను ఎనేబుల్ చేయడం ద్వారా అకౌంట్ సురక్షితం చేయండి.అనుమానాస్పద మెసేజ్‌లను వెంటనే రిపోర్ట్ చేసి బ్లాక్ చేయండి.మీకు తెలిసిన వ్యక్తి అని అనిపించినా,డబ్బు అవసరమని మెసేజ్ వస్తే కాల్ చేసి నిజంగా చెక్ చేయండి.

## యూపీ జర్నలిస్టును దారుణంగా హతమార్చిన దుండగులు

**ఉత్తరప్రదేశ్,అక్టోబర్25:**ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో గురువారం ఒక దారుణ హత్య జరిగింది.లక్ష్మీ నారాయణ్ సింగ్ అలియాస్ పప్పు సింగ్ (54) అనే జర్నలిస్టును నగరంలోని హోటల్ సమీపంలో దుండగులు కత్తులతో నరికి చంపారు.మృతుడు హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్ సింగ్కి మేనల్లుడు.నిందితులు పప్పు సింగ్‌పై మెడ, పొట్ట, చేతులపై 24 పైగా లోతైన గాయాలను కలిగించే విధంగా కత్తులతో దాడి చేశారు.తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన ఆయనను స్వరూప్ రాణి నెహ్రూ ఆసుపత్రికి తరలించినప్పటికీ వైద్యులు మృతి స్థిరంగా చెప్పారు.దర్యాప్తు అరెస్ట్‌లు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి తక్షణ దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో,కొద్ది రోజుల క్రితం మృతుడి మరియు నిందితుల మధ్య ఒక పాత వివాదం జరిగినట్లు తేలింది.అదనపు పోలీస్ కమిషనర్ అజయ్ పాల్ శర్మ తెలిపారు,హత్యకు దారితీసిన నిజమైన కారణాలపై లోతుగా పరిశీలిస్తున్నాం.ఇప్పటికే విశాల్ అనే నిందితుడు అరెస్ట్ అయ్యారు.పరారీలోఉన్న మరోఇద్దరు నిందితులను పట్టడానికి పోలీసులుముమ్మరంగా గాలింపు చేస్తున్నారు.మిగిలిన నిందితులను కూడాత్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులుధీమావ్యక్తం చేస్తున్నారు.

## జోగి రమేశ్ చుట్టు బిగుసుకుంటున్న ఉచ్చు



**విజయవాడ,అక్టోబర్25:**ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపిన నకిలీ మద్యం కేసులో కొత్త పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.ఈ కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు విచారణ సందర్భంగా మాజీ మంత్రి,వైకాపా నేత జోగి రమేశ్ పేరును ప్రస్తావించినట్లు సమాచారం. సిట్ అధికారులు ఏడు రోజుల కస్టడీ భాగంగా జనార్ధనరావు మరియు జగన్మోహనరావులను నెల్లూరు,విజయవాడ జైళ్ల నుండి తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి విచారించారు.ఈ విచారణలో జనార్ధనరావు,జోగి రమేశ్ ప్రలోభాలకు లోనై నకిలీ మద్యం వ్యాపారంలోకి ప్రవేశించానని వెల్లడించినట్లు తెలిసింది.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనకు జోగి రూ.3 కోట్లు సహాయం చేస్తానని హామీ ఇచ్చారని,ఆ డబ్బుతో ఆఫ్రికాలో డిస్టిలరీ ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించారని ఆయన వెల్లడించారు.జోగి రమేశ్‌పై ఆరోపణలు తీవ్రం జనార్ధనరావు చెప్పిన ప్రకారం,ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేసి,దానివల్ల అప్పటి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబును బద్నాం చేయాలని జోగి సూచించాడని పేర్కొన్నాడు.అంతేకాకుండా, వైసీపీ ప్రభుత్వ కాలంలో కూడా జోగితో కలిసి అక్రమ మద్యం వ్యాపారం చేసినట్లు వివరించాడు.ఎన్నికల సమయాన నిఘా పెరగడంతో ఆ వ్యాపారాన్ని నిలిపివేసినట్లు కూడా వెల్లడించాడు.ఆఫ్రికా వెళ్లే ముందు రోజు ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్ ఇంటికి వెళ్లి ఆయనను కలిసినట్లు,ఆ తర్వాత ఆయన సహాయకులు ములకలచెరువు,ఇబ్రహీంపట్నంలోని తయారీ కేంద్రాల సమాచారాన్ని అధికారులకు అందించారని తెలిపాడు.ఈ వివరాలతో సిట్ అధికారులు జోగి రమేశ్ పాత్రపై మరిన్ని ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. కేసులో ఆయనపై ఆరోపణలు బలపడడంతో,రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై భారీ తనిఖీలు



**హైదరాబాద్,అక్టోబర్25:**కర్నూలు బస్సు అగ్ని ప్రమాదం నేపథ్యం నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ అధికారులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు కొన్నింటిని సీజ్ చేయడం ద్వారా ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు జాగ్రత్తగా మారుతున్నారు.రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌రంగారెడ్డి జిల్లా బండ్లగూడ, వనస్థలిపురం ప్రాంతాల్లో ఆర్టీఏ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.ఈ తనిఖీలలో60కి పైగా వాహనాలు పరిశీలించబడ్డాయి,వీటిలో 12 బస్సులపై కేసులు నమోదు,మరియు 8 బస్సులను సీజ్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు,ఎందుకంటే అవి సరైన పత్రాలు లేదా భద్రతా ప్రమాణాలను పాటించలేదు.ఇతర ప్రాంతాల్లో తనిఖీలు ముత్తంగి ఎగ్జిట్3,రాజేంద్రనగర్ పరిధిగగన్‌పహాడ్,ఎల్బీనగర్ చింతలకుంట వంటి ప్రాంతాల్లోనూ అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచిహైదరాబాద్‌కు వస్తున్న బస్సులనుఆపి, ఫైర్ సేఫ్టీ పరికరాలు,మెడికల్ కిట్లు లభ్యతను జాగ్రత్తగా పరిశీలించారు.భద్రతకు అధికారుల హెచ్చరికప్రయాణికుల భద్రతను ముఖ్యంగా దృష్టిలో ఉంచి ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంగా హెచ్చరించారు.ఈ రకమైన తనిఖీలు రాబోయే రోజుల్లోనూ కొనసాగుతాయని వారు తెలిపారు.

## మహిళా డాక్టర్ ఆత్మహత్య పోలీస్, ఎంపీపై ఆరోపణలు



**ముంబై,,అక్టోబర్25:** మహారాష్ట్ర సతారా జిల్లాలో 28 ఏళ్ల మహిళా డాక్టర్ ఆత్మహత్య గమనార్హమైన కలకలం రేపింది. ఫల్తాన్ తహసిల్ ఆసుపత్రి ఈ డాక్టర్ గురువారం రాత్రి ఒక హోటల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.ఆమె తన అరచేతిపై రాసిన సూసైడ్ నోట్‌లో గత ఐదు నెలల్లో సబ్‌ఇన్‌స్పెక్టర్ గోపాల్ బద్నే ఆమెను నాలుగు సార్లు అత్యాచారం చేసి,మానసికంగా వేధించాడని పేర్కొన్నారు.నోట్‌లోని మరోఆరోపణలు డాక్టర్ తన నోట్‌లో ఒక ఎంపీ,అతని ఇద్దరు వ్యక్తిగత సహాయకుల పేర్లను కూడా పేర్కొన్నారు.పోలీసులపై నిరాకరణ వ్యక్తం చేసినప్పుడు,ఆ రాజకీయ వ్యక్తులు మరియు వారి సహాయకులు ఆమెపై ఒత్తిడి చూపించారని, కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అధికారుల చర్యలు ఈ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆదేశాల మేరకు,ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ గోపాల్ బద్నేను తక్షణమే సస్పెండ్ చేశారు.ఫల్టన్ గ్రామీణ పోలీసు శాఖలోని మరొక ముగ్గురు అధికారులపై కూడా దర్యాప్తు ప్రారంభమైంది.సమాజంలో ప్రతిక్రియాఈ ఘటనం స్థానిక సమాజంలో మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చర్చలకు కారణమైంది.మహిళాడాక్టర్ పై భయంకరమైన వేధింపులు,అత్యాచార ఆరోపణలు,రాజకీయవ్యక్తుల చేసహకారం వంటిఅంశాలుగమనార్హంగారాయి.

## అమెరికాలో కాల్పులు..నలుగురి పరిస్థితి విషమం



**వాషింగ్టన్,అక్టోబర్25:**సంఘటన వివరాలు:వాషింగ్టన్ డీసీలోని హోవార్డ్ యూనివర్శిటీ క్యాంపస్ దగ్గర శుక్రవారం సాయంత్రం జరిగిన కాల్పులు తీవ్ర కలకలానికి దారితీశాయి.ఈ ఘటన హోమ్‌కమింగ్ వీకెండ్ సందర్భంగా చోటుచేసుకుంది.విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన వేడుకల సమయంలో ఆకస్మికంగా కాల్పులు జరిగాయి.గాయపడిన వారు:పోలీసుల ప్రకారం,కనీసం నలుగురు వ్యక్తులు గాయపడ్డారు,వీరిలో ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని తెలిపారు.మరొకరు కూడా తీవ్రంగా గాయపడ్డారు.సందేహితులు దర్యాప్తు:పోలీసులు ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు అనుమానిస్తున్నారు. అయితే,ఇంకా సందేహితులను పట్టుకోలేదు.కాల్పుల వెనుక ఉన్న ఉద్దేశం లేదా కారణం ఏమిటో పోలీసులు వెల్లడించలేదు.ప్రదేశం పరిస్థితి:కాల్పులు జరిగిన ప్రాంతం జార్జియా అవెన్యూ మరియు హోవార్డ్ ప్లేస్ విజూ సమీపంలో ఉంది.భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు ఆ ప్రాంతంలోని రహదారులను తాత్కాలికంగా బ్లాక్ చేశారు.హోవార్డ్ యూనివర్శిటీ అధికారులు ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత కోసం అదనపు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ ఘటనలో గాయపడిన వారు విశ్వవిద్యాలయ విద్యార్థులేనా అనే వివరాలు ఇంకా నిర్ధారించబడలేదు.

## భారత్‌లో జమ్మూకాశ్మీర్ అంతర్భాగమే..ఇందులో రాజీలేదు: హరీష్



**న్యూఢిల్లీ,అక్టోబర్ 25:**యూఎన్‌లో పాకిస్తాన్‌పై మరోసారి ధ్వజమెత్తారు భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్.జమ్మూకాశ్మీర్ భారత్‌లో ఎల్లప్పుడూ అంతర్భాగమేనని..విడదీయరాని బంధంగా ఉందని.ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.పాకిస్తాన్ చట్ట విరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాల్లో విరీతంగా మానవ హక్కుల ఉల్లంఘన జరగుతోందని..దానిని అంతం చేయాలని పిలుపునిచ్చారు.పాక్‌సైనికఆక్రమణ,అణిచివేత,క్రూరత్వం,వనరుల అక్రమ దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్న ప్రాంతాల్లో మానవ హక్కుల ఉల్లంఘనలను అంతం చేయాలని హరీష్ కోరారు.తమది వసుధైక కుటుంబం.హరీష్‌జమ్మూకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం అయినప్పటికీ భారత్‌లో అంతర్భాగం అన్నారు.ఆ ప్రాంత ప్రజలు తమ ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటారని చెప్పారు.ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయమని ఎద్దేవా చేశారు. తమది వసుధైక కుటుంబమని హరీష్ నొక్కి చెప్పారు.ప్రపంచ కూడా తమను ఒకే కుటుంబంగా చూడాలని ఆయన అభ్యర్థించారు.

## గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు.. నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం




**తిరుమల,అక్టోబర్25:**ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో నగరాల విస్తరణ, పట్టణాభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పురోగమిస్తున్నాయి.వాటిలో భాగంగానే తిరుపతి ని గ్రేటర్ సిటీగా మార్చే ప్రతిపాదనకు తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం తిరుపతి నగర అభివృద్ధికి కీలక మలుపుగా భావిస్తున్నారు.ఇప్పటి వరకూ తిరుపతి నగరపాలక సంస్థ పరిధి 30.17 చదరపు కిలోమీటర్ల మేర ఉంది.అయితే,గ్రేటర్ ప్రతిపాదన అమలులోకి వస్తే ఈ విస్తీర్ణం ఏకంగా 283.80 చదరపు కిలోమీటర్లకు పెరిగే అవకాశం ఉంది.అంటే,నగరం దాదాపు పది రెట్లు విస్తరించనుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు.తిరుపతి మహానగర పాలికలో తిరుపతిగ్రామీణ,చంద్రగిరి,రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లా యంత్రాంగం ఈ ప్రతిపాదనలు చేసింది.గ్రేటర్ తీర్మానాన్ని ప్రభుత్వ ఆమోదం ఈ మేరకు తిరుపతి గ్రేటర్ తీర్మానాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపుతున్నట్లు మేయర్ డాక్టర్ శిరీష ప్రకటించారు.తిరుపతి ఎస్వీయూ సెనేట్ హాల్లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో,కమిషనర్ ఎన్.మౌర్య 108 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టారు.ఈ సమావేశంలో గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం లభించింది.ఈ విస్తరణతో తిరుపతి నగరం విస్తరించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల తిరుపతి పర్యటనలో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ విస్తరణ అవసరమని సూచించారు. ఈ సూచనల మేరకు జిల్లా యంత్రాంగం గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనలను రూపొందించింది.గ్రేటర్ ప్రతిపాదన ప్రభావం ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత గ్రేటర్ తిరుపతి ఏర్పడనుంది.గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు తాత్కాలికంగా వాయిదా వేయాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.చంద్రగిరి,శ్రీకాళహస్తి ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకుని, మరిన్ని పంచాయతీలను విలీనం చేయాలని కోరారు.అయితే వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు దీనికి అంగీకరించలేదు.వారు వెంటనే ఓటింగ్‌కు డిమాండ్ చేశారు.మేయర్ శిరీష కోఆప్షన్ సభ్యులు,ఎంపీ, ఎమ్మెల్సీల అభిప్రాయాలను సేకరించారు.ఎక్కువమంది సభ్యులు గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడంతో మెజారిటీ సభ్యుల ఆమోదంతో ప్రకటించారు.

## తుఫాను ముప్పు..4 రోజులు కుండపోత వర్షాలు



**హైదరాబాద్,అక్టోబర్23:** మొంతా తుఫాను ముప్పు ముంచుకొస్తోంది.బంగాళాఖాతంలో అల్పపీడనం తీవ్రంగా బలపడి వాయుగుండంగా మారిందని.దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా ఏపీకి ఎక్కువగా ముప్పు ఉందని పేర్కొంది.భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.జాగ్రత్తగా ఉండలంటూ శనివారం ఐఎండీ ప్రకటన విడుదల చేసింది. తీవ్ర వాయుగుండంగా.మారి ఏపీ తీరాన్నితాకే అవకాశం ఉందని పేర్కొంది. వాయుగుండం ఏపీ తీరం వైపు కదులుతుందని.తీవ్ర తుఫానుగా మారి ఏపీ తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఈనెల 28 సాయంత్రం తుఫాను తీరందాటనుంది.కళింగపట్నం-మచిలీపట్నం మధ్య కాకినాడ సమీపంలో తుఫాను తీరం దాటనుంది.గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు తుఫాను తీవ్ర తుఫానుగా మారి తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.వాయుగుండం రేపటికి తీవ్ర వాయుగుండంగా.27 నాటికి తుపానుగా.28 నాటికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది.తుఫానుగా బలపడితే మొంతా గా నామకరణం చేయనున్నారు.ఏపీలో భారీ వర్షాలు.కాగా తుఫాన్ హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. జిల్లా,మండల అధికారులతో విశాఖ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3 రోజులు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. ఏపీలో వచ్చే నాలుగు రోజులపాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.. కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది. తెలంగాణాలో కూడా భారీ వర్షాలుతెలంగాణాలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.ఈరోజు,రేపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి రాష్ట్రం లోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. సోమవారం రాష్ట్రంలోని కొన్ని ఉత్తర, ఈశాన్య జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.శనివారం,ఆదివారం, సోమవారం రాష్ట్రంలోని కొన్నిజిల్లాల్లోఉరుములు మెరుపులు,30నుండి40 కి.మీ వేగంతో కలిగిన ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లో వర్షంపడే అవకాశం ఉంది.ప్రకారం సాయంత్రం 7గంటలకు వర్షం పడే అవకాశం 52 ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు కూడా ఉన్నాయి.



## బాలుడిపై సీనియర్ల లైంగిక దాడి



నిర్మల్ జిల్లాలో తీవ్రకలకలం రేపిన ఒకఅమానుషఘటన ఆలస్యంగా వెలుగులోకివచ్చింది. ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ బీసీ సంక్షేమ విద్యార్థివసతి గృహంలో ఆరోతరగతి చదువుతున్న ఒక బాలుడిపై తొమ్మిదో తరగతి విద్యార్థులు ఇద్దరు లైంగిక దాడికిపాల్పడ్డారు. వేధింపులు, టిసి తీసుకుని వెళ్లిపోయిన కుటుంబం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్థానిక బీసీహాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. ఈ క్రమంలో ఈ నెల 21వ తేదీ అర్ధరాత్రి తొమ్మిదోతరగతి చదువుతున్న ఇద్దరువిద్యార్థులు ఆరో తరగతి చదువుతున్న బాలుడిని నిద్రలేపి, వసతి గృహం పక్కకు తీసుకెళ్లి ఈ దారుణానికి పాల్పడ్డారు. బాధితుడు ఈ విషయం గురించి తన కుటుంబసభ్యులకు తెలియజేయడంతో వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే పాఠశాలకు వచ్చి తమ కుమారుడికి టీసీ (ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్) తీసుకుని, హాస్టల్ ఖాళీ చేయించి ఇంటికి తీసుకెళ్లారు. యాజమాన్యం చర్యలు, ఆరోపణలు ఈ విషయాన్ని తోటి విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోనగిరి నరేందర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన హాస్టల్ వార్డెన్ ప్రకాశ్ వద్ద వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, అఘాయిత్యానికి పాల్పడిన ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి ఘటనను వివరించారు. ఆ తర్వాత ఈ నెల 23న వారిద్దరికీ టీసీలు ఇచ్చి పాఠశాల నుంచి పంపించివేశారు. ఈ వసతి గృహంలో, పాఠశాలలో ఇలాంటి ఘటనలుగతంలోనూపలుమార్లుజరిగాయని, కానీయాజమాన్యం వాటినిబయటకు పొక్కకుండా తొక్కిపెడు తోందన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

## భారత దళాల త్రిశూల్
### విన్యాసాలు.. పాక్ కు టెన్షన్



**న్యూఢిల్లీ, అక్టోబర్25:** పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న సర్‌క్రీక్ ప్రాంతంలో భారత త్రివిధ దళాలు"త్రిశూల్" పేరుతో భారీ ఉమ్మడి విన్యాసాలకు సన్నద్ధం అవుతున్నాయి. భారత్ ఇచ్చిన నోటమ్ తర్వాత, తీవ్ర ఆందోళన చెందిన పాకిస్థాన్ తమమధ్య మరియు దక్షిణ ఎయిర్‌స్పేస్‌లో ఆంక్షలు విధించింది. సర్‌క్రీక్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక మౌలిక సదుపాయాలు పెంచుతున్న నేపథ్యంలో, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల హెచ్చరికలు జారీ చేయడం మరియు వెంటనే ఈ భారీ విన్యాసాలు చేపట్టడం అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. విన్యాసాల లక్ష్యం, వ్యూహాత్మక ప్రాముఖ్యత భారత ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ పాల్గొనే ఈ త్రిశూల్ సైనిక విన్యాసాలు అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ విన్యాసాల లక్ష్యం ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాలను ప్రదర్శించడం, ఆత్మనిర్భరత, ఆవిష్కరణలను చాటడం. దక్షిణ కమాండ్ దళాలు క్రీక్, ఎడారి ప్రాంతాలు, సౌరాష్ట్ర తీరంలోఉభయచర ఆపరేషన్లతో సహా సంక్లిష్ట భౌగోళిక ప్రాంతాలలో ఉమ్మడి కార్యకలాపాలను చేపట్టనున్నాయి. ఈ విన్యాసాల కోసం ఏకంగా 28 వేల అడుగుల ఎత్తు వరకు గగనతలాన్ని రిజర్వ్ చేసుకున్నట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. భారత్ ఈ విన్యాసాలను సర్‌క్రీక్ సింధ్‌కరాచీ అక్షానికి దగ్గరగా నిర్వహించడం అత్యంత వ్యూహాత్మక ప్రాముఖ్యతను సంతరించుకుంది. రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక, పాక్ ఆందోళన సర్‌క్రీక్ అనేది గుజరాత్, సింధ్ (పాకిస్థాన్) మధ్యఉన్న 96కిలోమీటర్లపొడవునా ఉండే చిత్తడి ప్రాంతం, ఇది రెండు దేశాలకు అత్యంత కీలకం. సర్‌క్రీక్ ప్రాంతంలో పాకిస్థాన్ తమసైనిక మౌలిక సదుపాయాలను పెంచుతోందని ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లు వచ్చాయి. దీనిపై ఇటీవల విజయదశమి సందర్భంగా తీవ్రంగా స్పందించిన రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్, సర్‌క్రీక్ సెక్టార్‌లో ఏదైనా వక్రబుద్ధి చూపించడానికి పాకిస్థాన్ సాహసిస్తే, దానికిచ్చే సమాధానం చరిత్రను, భౌగోళిక రూపురేకలనుమార్చేస్తుందని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్ది రోజులకే భారత్ భారీ సైనిక విన్యాసాలను చేపట్టడంతో, పాకిస్థాన్ తమ కేంద్ర, దక్షిణ గగనతలంలో విమాన మార్గాలపై ఆంక్షలు విధించింది. ఇది ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలను స్పష్టం చేస్తోంది.

## మరో ట్రావెల్ బస్సు బోల్తా

కర్నూలు బస్సు దుర్ఘటన జ్ఞాపకం ఇంకా మాయంకాలేదు. ఇదే సమయంలో నెల్లూరులో మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. పెళ్లకూరు మండలం కొత్తూరు జాతీయ రహదారి వద్ద లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో బస్సు ఐరన్ బారికేడ్‌ను ఢీకొట్టింది. బారికేడ్ లేకపోతే బస్సు పక్కకు ఒరిగే ప్రమాదంఉండేదని అధికారులు తెలిపారు. అదృష్టవశాత్తు ప్రాణనష్టం లేకుండా తప్పించుకున్న ప్రయాణికులు ఈ ప్రమాదసమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో పాటు 34మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు గట్టిగాఢీ కొనడంతో ప్రయాణికులు భయాందోళనకుగురైనా, ఎలాంట ప్రాణనష్టం జరగలేదు.
అనంతరం వారిని ఇతర వాహనాల ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రోకో విధ్వంసం.. టీమిండియా ఘన విజయం



**సిడ్నీ, అక్టోబర్25:**ఆస్ట్రేలియాలో మూడు వన్డేమ్యాచ్‌ల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో పరాజయపాలైన టీమిండియా, మూడో, చివరి వన్డేలో సమష్టిగా రాణిస్తూ విజయం సాధించింది. ఆఖరి మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో భారత్ గెలిచింది. దీంతో సిరీస్ మొత్తం 21తో ఆస్ట్రేలియాకు కైవసం అయ్యింది. టీమిండియా సీనియర్ బ్యాటర్లలో రోహిత్ శర్మ(125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 121 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(81 బంతుల్లో 7 ఫోర్లతో 74 నాటౌట్) అజేయ అర్ధశతకంతో రాణించాడు. తమలో ఇంకా వన్డే క్రికెట్ ఆడే సత్తా ఉందని చాటి చెప్పారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. మ్యాట్ రేన్‌షా(58 బంతుల్లో 2 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా. మిచెల్ మార్ష్(41), మాథ్యూ షార్ట్(30) విలువైన ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా(4/39) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు. సునాయస విజయాన్నందుకుంది. వాషింగ్టన్ సుందర్(2/44) రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం భారత్ 38.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 232 పరుగులు 69 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(24)మరోసారి విఫలమవ్వగా. ఆసీస్ బౌలర్లలో జోష్‌హజెల్ వుడ్ ఒక వికెట్ పడగొట్టాడు. సెంచరీతో చెలరేగిన రోహిత్‌శర్మ ప్లేయర్‌ఆఫ్ దిమ్యాచ్ అవార్డ్ లభించింది. బుధవారం నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. 237 పరుగుల స్వల్ప లక్ష్యచేధనలో టీమిండియాకు శుభారంభం దక్కింది. శుభ్‌మన్ గిల్(24) త్వరగానే ఔటైనా. తొలి వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం లభించింది. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీతో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. 63 బంతుల్లో రోహిత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా. విరాట్ కోహ్లీ తనదైన శైలిలో చెలరేగాడు. 56 బంతుల్లో కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా. రోహిత్ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 168 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు.



## మెరిసిన హర్షిత్ రాణా



**సిడ్నీ, అక్టోబర్25:** సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరివన్డేలో టీమిండియా బౌలర్లు అద్భుత ప్రదర్శనతో దుమ్ములేపారు. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో కీలకమైన ఈపోరులో మొదటబ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు236 పరుగులకేకుప్పకూలింది. భారతబౌలర్లు లైన్, లెంగ్త్‌పై అపూర్వ నియంత్రణ కనబరుస్తూ ఆసీస్ బ్యాటర్లనుఒక్కొక్కరిని పెవిలియన్‌కి పంపారు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. మ్యాట్ రేన్‌షా(58 బంతుల్లో 2 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా. మిచెల్ మార్ష్(41), మాథ్యూషార్ట్(30)విలువైన ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా(4/39) నాలుగు వికెట్లు తీయగా. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, అక్షర్‌పటేల్ తలో వికెట్ తీయగా. వాషింగ్టన్ సుందర్(2/44) రెండువికెట్లుపడగొట్టాడు. ఆసీస్‌కు ఓపెనర్లు ట్రావిస్‌హెడ్(29), మిచెల్ మార్ష్(41) శుభారంభం అందించారు. తొలివికెట్‌కు 61 పరుగులు జోడించిన అనంతరంసిరాజ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి పవర్‌ప్లేలో ఆసీస్ వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. అనంతరం మాథ్యూషార్ట్‌తో కలిసి మిచెల్‌మార్ష్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశాడు. హర్షిత్ రాణా ఔట్ చేయగా కానీ హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేసి పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటికే మాథ్యూ షార్ట్(30)ను వాషింగ్టన్ సుందర్ ఔట్ చేయగా. అలెక్స్ క్యారీ(24)ని శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ క్యాచ్‌తో హర్షిత్ రాణా ఔట్ చేశాడు. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో అయ్యర్ పక్కటెముకలకు తీవ్ర గాయమైంది. ఓవైపు వికెట్లు పడినా మరోవైపు మ్యాచ్ రేన్‌షా 48 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని వాషింగ్టన్ సుందర్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు.

# బాహుబలి: ది ఎపిక్ మళ్లీ తెరపై రీ రిలీజ్




**టాలీవుడ్, అక్టోబర్25:**భారత సినీ చరిత్రలో అద్భుతమైన దృశ్య కావ్యంగా నిలిచిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి సృష్టి బాహుబలి మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. సినిమా విడుదలై దాదాపు 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, రెండు భాగాలను కలిపి "బాహుబలి:ది ఎపిక్ పేరుతో కొత్తగా సిద్ధం చేసిన ఈ వెర్షన్‌ను అక్టోబర్ 31న థియేటర్లలో రీ రిలీజ్ చేయనున్నారు. సరికొత్త సాంకేతికతతో మెరుగైన అనుభవం ఈసారి కేవలం పాత సినిమా ప్రదర్శన మాత్రమే కాదు, ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలిగించాలన్న ఉద్దేశ్యంతో సినిమా టీమ్ సాంకేతికంగా పలు అప్‌డేట్‌లు చేసింది. ఐమాక్స్, 4డీఎక్స్, డాల్బీ సినిమా వంటి అత్యాధునిక ఫార్మాట్లలో బాహుబలి: ది ఎపిక్ విడుదల కానుంది. రీమాస్టర్ చేసిన విజువల్స్, అధిక నాణ్యత గల సౌండ్ డిజైన్‌తో ఈ సినిమా కొత్త తరహా విజువల్ స్పెక్టకిల్‌గా మారబోతోంది. సెన్సార్ పూర్తి–కొత్త నిడివి 3 గంటలు 44 నిమిషాలురెండు భాగాలను ఒకే సినిమాగా కూర్చిన ఈ వెర్షన్ మొత్తం నిడివి 3 గంటల 44 నిమిషాలుగా నిర్ణయించారు. ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ట్రైలర్ విడుదలైన వెంటనే సినిమాచుట్టూ మళ్లీభారీ హైప్‌నెలకొంది. అభిమానుల్లో ఉత్సాహం–మరోసారి బాహుబలి ప్రపంచంలోకిఒక దశాబ్దం తర్వాత తమ అభిమాన చిత్రాన్ని పెద్ద తెరపై, అదీ ఐమాక్స్ వంటి ఫార్మాట్లలో చూడాలనే ఉత్సాహంతో సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు. బాహుబలి రీ రిలీజ్ టికెట్ల కోసం ఇప్పటికే ఆన్‌లైన్ బుకింగ్‌లు వేగంగా సాగుతున్నాయి.

# 36 ఏళ్ల తర్వాత శివ-థియేటర్లలో వేడుక




**టాలీవుడ్, అక్టోబర్25:**టాలీవుడ్‌లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మరియు కింగ్ అక్కినేని నాగార్జున నటనలో రూపొందిన కల్ట్ క్లాసిక్ చిత్రం శివ మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. ఈ చిత్రం 36ఏళ్ల క్రితం తెలుగు సినిమా చరిత్రను మలుపుతిప్పింది. నవంబర్ 14న ఈ సినిమా గ్రాండ్ రీరిలీజ్ కావాల్సి ఉంది. సినీ ప్రముఖుల గుర్తింపు మరియు అభిమానుల ఉత్సాహం సినిమా రీరిలీజ్‌సందర్భంలో, చిత్రపరిశ్రమ ప్రముఖులు శివతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పటికే శేఖర్‌కమ్ముల, అశుతోష్ గోవారికర్‌వీడియోలను విడుదల చేసి అభిమానులతో సంతాపం పంచారు. తాజాగా ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ కూడా ఈ జాబితాలో చేరి ప్రత్యేక వీడియో ద్వారా అభిమానులను ఉత్సాహపరిచారు. అల్లుఅర్జున్ సందేశం అల్లుఅర్జున్ వీడియోలో మాట్లాడుతూ, తెలుగు సినిమా చరిత్రలో శివ ఒకఐకానిక్ చిత్రం. ఈసినిమా ఒక్కటేఎన్నో మార్పులు తీసుకువచ్చింది. రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా జరుపుకోవాలి. అక్కినేని అభిమానులు, తెలుగు సినీ ప్రియులకు నా విజ్ఞప్తి:థియేటర్‌కు వెళ్ళేటప్పుడు రెండు లారీల పేపర్లు తీసుకెళ్లండి అని ఆయన వ్యక్తం చేశారు.

# హీరో శర్వానంద్ షర్ట్‌లెస్ లుక్ వైరల్



**టాలీవుడ్, అక్టోబర్25:** హీరో శర్వానంద్ తన కొత్త సినిమా బైకర్ కోసం పూర్తి బాడీ ట్రాన్స్ ఫర్మేషన్ చేశాడు. ఇటీవల ఆయన షర్ట్‌లెస్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. కొత్తలుక్‌లో బక్కచిక్కి, సన్నగా, ఫిట్‌గా కనిపిస్తున్నశర్వాప్రస్తుతం ట్రెండింగ్ టాపిక్‌గా మారిపోయాడు. లుక్ మారిన శర్వా–ఇండస్ట్రీలో చర్చసినీ ఇండస్ట్రీలో టాలెంట్‌తో పాటులుక్స్ కూడాచాలా కీలకం. మహేష్‌బాబు, రామ్ చరణ్, నాని, ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరోలు తమ సినిమాల కోసం తరచూ కొత్త లుక్స్ ట్రై చేస్తుంటారు. ఇప్పుడు ఆ జాబితాలోకి శర్వానంద్ కూడా చేరాడు. ఆంధ్రా తెలంగాణ అప్పుల సంక్షోభం అభిలాష్‌రెడ్డి దర్శకత్వంలో, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న "బైకర్" ఫస్ట్ లుక్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. రేసింగ్ ట్రాక్‌లో బైక్‌పై దూసుకెళ్తున్న శర్వా స్టైలిష్ యాక్షన్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఆయన అటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్ పూర్తిగా కొత్తగా అనిపించింది. శర్వానంద్ షర్ట్‌లెస్ లుక్ వైరల్ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన షర్ట్‌లెస్ ఫోటోలు చూసి అభిమానులు షాక్ అయ్యారు. శర్వా పూర్తిగా సన్నగా, ఫిట్‌గా మారిపోయాడు. ముఖంలో కూడా భారీ మార్పు కనిపిస్తోంది. అభిమానులు కామెంట్స్‌లో "ఇది నిజంగా శర్వానందేనా? ఈ ట్రాన్స్ ఫర్మేషన్ టాప్ క్లాస్! అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. పాత్ర కోసం కష్టపడ్డ శర్వాబైకర్ సినిమాలో శర్వా ఒక ప్రొఫెషనల్ రేసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఆ రోల్‌కు తగ్గట్టుగా ఆయన ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ చేశాడు. గతంలో"రణరంగం, మహాసముద్రం వంటి సినిమాల్లో కూడా బాడీ ట్రాన్స్ ఫర్మేషన్‌తో ఆకట్టుకున్న శర్వా, ఈసారి మాత్రం మరింత హార్డ్ వర్క్ చేశాడు. ఫ్యాన్స్ ఎక్స్ పెక్టేషన్స్ పెరిగిపోయాయి ప్రస్తుతం సోషల్ మీడియాలో శర్వానంద్ కొత్త లుక్ హాట్ టాపిక్‌గా మారింది. ఆయన డెడికేషన్, ప్యాషన్ చూసిఅభిమానులు ఫిదాఅవుతున్నారు. అందరూ ఒకటే చెబుతున్నారు బైకర్‌తో శర్వా మళ్లీ సాలిడ్ హిట్ కొట్టాలి!

# వాళ్ళు యువరాజ్‌కు వెన్నుపోటు పొడిచారు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 25:**టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ఇటీవల చేసిన సంచలన వ్యాఖ్యలు క్రీడా ప్రపంచంలో చర్చకు కారణమయ్యాయి. తన కుమారుడు యువరాజ్ సింగ్ కెరీర్‌కి సంబంధించిన విషయాలను ఇన్‌సైడ్‌స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చర్చిస్తూ, మాజీ కెప్టెన్లు ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ సహా పలువురు సహచర ఆటగాళ్లపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాడు ఎవరనే ప్రశ్నకు బదులిస్తూ ఆయన ఈ వివాదాస్పద విషయాలు వెల్లడించారు. విజయం, డబ్బు, కీర్తిఉన్న చోట నిజమైన స్నేహితులు ఉండరు. వెన్నుపోటు పొడిచేవారే ఎక్కువగా ఉంటారు. యువరాజ్‌కు జట్టులో సచిన్ టెండూల్కర్ మాత్రమే నిజమైన స్నేహితుడుఅని ఆయన పేర్కొన్నారు. ధోనీ, కోహ్లీలపై విరుచుకుపడుతూ, యువరాజ్‌సింగ్ అంటే అందరికీభయం. దేవుడు సృష్టించిన గొప్పఆటగాడు అతను. అందరూ తమస్థానాల గురించి భయపడ్డారని ఎంఎస్ ధోనీ సహా ప్రతి ఒక్కరూ ఓహ్, ఇతను నా కుర్చీని (స్థానాన్ని) లాక్కుంటాడేమో అనిభయపడ్డారు అని యోగ్‌రాజ్‌సింగ్ఆరోపించారు. యువరాజ్‌కెరీర్ చివరిదశలో కెప్టెన్‌గా ఉన్న కోహ్లీ సహాయం చేయలేకపోయాడని, ఎందుకంటే అందరూ తమస్థానాల గురించిభయపడ్డారని ఆయనఅభిప్రాయపడ్డారు. ఇక అత్యుత్తమ క్రికెటర్ ఎవరనే ప్రశ్నకు, ఆల్‌రౌండర్ల విషయానికి వస్తే కపిల్‌దేవ్ అత్యుత్తమ ఆటగాడు. బ్యాట్స్ మన్ లలో సచిన్‌టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్, సౌరవ్ గంగూలీ వంటి గొప్ప ఆటగాళ్లు ఉన్నా, నా దృష్టిలో వారందరి కంటే యువరాజే గొప్పవాడు. అతనికి సరైన అవకాశాలు వచ్చి ఉంటే, సుమారు 200 టెస్టు మ్యాచ్‌లు ఆడి, 200 సెంచరీలు సాధించే సత్తా ఉండేది'అని అన్నారు. గతంలో కూడా పలుమార్లు ధోనీపై విమర్శలు చేసిన యోగ్‌రాజ్, తాజా వ్యాఖ్యలతో మరోసారి ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చారు.

# ది గర్ల్‌ఫ్రెండ్ ట్రైలర్ లో హైలైట్స్ ఇవే!




**టాలీవుడ్, అక్టోబర్25:**నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ఇటీవలి సంవత్సరాలలో వరుస బ్లాక్ బస్టర్లతో తెలుగు, తమిళం, హిందీ సినీ పరిశ్రమల్లో సత్తా చాటింది. యానిమల్, పుష్ప 2:ది రూల్, ఛావా, థామా సినిమాలతో ఆమె స్టార్‌డమ్ మరింత పెరిగింది. ఒక వైపు గ్లామర్, మరో వైపు ఎమోషన్, అవసరమైతే మాస్ యాక్షన్–ఎలాంటి పాత్ర అయినా చేయగల నటి అని నిరూపించుకుంది. తాజాగా రష్మిక పూర్తిగా తనదైన ప్రాధాన్యత ఉన్న లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో నటిస్తోంది. అదే ది గర్ల్‌ఫ్రెండ్ ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. "మనం చిన్న బ్రేక్ తీసుకుందామా. అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్ ఎమోషనల్‌గా సాగింది. ఇందులో రష్మిక బాయ్ ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.

# సైబర్ నేరగాళ్ల కొత్త మోసం..సీపీ సజ్జనార్ కే షాక్



**హైదరాబాద్, అక్టోబర్25:**డైనమిక్ ఐపీఎస్ అధికారి, హైదరాబాద్ నూతన సీపీ వీసీ సజ్జనార్‌కు ఒక విచిత్రమైన అనుభవం ఎదురైంది. సైబర్ నేరగాళ్లు ఏకంగా ఆయన ఫొటోనే వాట్సాప్ ప్రొఫైల్ చిత్రంగా (డీపీ) పెట్టుకుని, పలువురికి సందేశాలు పంపుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. తరచూ సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ ఫొటోనే ఇలా దుర్వినియోగం కావడం కలకలం రేపుతోంది. సీపీ సజ్జనార్ ఇచ్చిన హెచ్చరికసైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పేరుతో సందేశాలు పంపిన ఫొటో స్క్రీన్ షాట్‌ను ఎక్స్‌లో షేర్ చేస్తూ సీపీ సజ్జనార్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు:జాగ్రత్త! ముఖంచూసిమోసపోవద్దు. వాట్సాప్‌లో డీపీగా నా ఫోటోను పెట్టుకుని తెలిసిన వాళ్లకు సందేశాలు పంపిస్తున్నట్లు నా దృష్టికివచ్చింది. ఇవి నకిలీ ఖాతాలు, పూర్తిగా మోసపూరితమైనవి. ఇలాంటి సందేశాలకు స్పందించకండి. ఆ నంబర్లను వెంటనే బ్లాక్ చేసి రిపోర్ట్ చేయండి. సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలను అసలే ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపించొద్దు. మీ జాగ్రత్తే సైబర్ మోసగాళ్లకు అడ్డుకట్ట అనే విషయం మరచిపోవద్దు. ఫిర్యాదు చేయాల్సిన మార్గాలు నకిలీ వాట్సాప్ ఖాతాలు మీ దృష్టికి వస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సీపీసూచించారు. అలాగే, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఆర్టీసీ నుంచి సీపీగా బాధ్యతలు తీసుకున్న సజ్జనార్, ఇలాంటి సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## భారత్ వ్యవసాయ టెక్నాలజీ ఇప్పుడు ఇతర దేశాలు పరీక్షిస్తున్నాయి




**న్యూఢిల్లీ, అక్టోబర్25:**గూగుల్ భారతదేశంలో తయారుచేసిన వ్యవసాయ టూల్స్‌ను ఇప్పుడు మరిన్ని ఆసియా దేశాలకు తీసుకెళ్తోంది. కంపెనీ తెలిపిన వివరాలప్రకారం, మరియు అనే రెండుటూల్స్‌ను ఇప్పుడు మలేషియా, వియత్నాం, ఇండోనేషియా, జపాన్ దేశాల్లో కూడా పరీక్షిస్తున్నారు. ఈ టూల్స్ మొదట భారత్‌లోనే అభివృద్ధి చేయబడ్డాయి, ఇప్పుడు అవి ఇతర దేశాలకు విస్తరించడం గూగుల్ వ్యవసాయ రంగాన్ని మరింత టెక్నాలజీ ఆధారంగా, స్థిరంగా మార్చాలనే ప్రయత్నంలో భాగం. టెక్నాలజీ ద్వారా రైతులు వేగంగా. గూగుల్ ప్రకారం, ఈ విస్తరణ వాస్తవ ప్రపంచ సమస్యల పరిష్కారానికి ఉపయోగించడం"అనే పెద్ద మిషన్‌లో భాగం. భారత్‌లో ఈ మోడళ్లను ఉపయోగించిన తర్వాత కంపెనీ గమనించింది టెక్నాలజీ ద్వారా రైతులు వేగంగా, ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు. గూగుల్ చెబుతున్నది ఒక్కటే భారతదేశంలోని సవాళ్లకు పరిష్కారం కనుక్కోగలిగితే, ప్రపంచంలోని అనేక దేశాలకు కూడా అది ఉపయోగపడుతుంది. నీటి వనరులు ఎక్కడ ఉన్నాయో గుర్తిస్తాయి ఈ రెండు రిమోట్ సెన్సింగ్ మరియు మెషీన్ లెర్నింగ్ ఆధారంగా వ్యవసాయ పరిస్థితులను అర్థం చేసుకుంటాయి. ప్రధానంగా రైతులు ఉపయోగించే భూములు, పంటల ఆకారాలు, చెట్లు, నీటి వనరులు ఎక్కడ ఉన్నాయో గుర్తించడానికి ఉపయోగపడుతుంది. అంటే, వ్యవసాయ భూమి, పొలాలు, సరస్సులు, చెరువులు వంటి ప్రాంతాలను డేటా ఆధారంగా చూపిస్తుంది. ఇది రైతులు తమ భూభాగాన్ని, పంటల స్థితిని సమీక్షించుకోవడానికి, అలాగే నీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవడానికి సహాయపడుతుంది. పంటల పెరుగుదల దశలను, ఎప్పుడు విత్తబడ్డాయి, ఎప్పుడు కోతకు సిద్ధమవుతాయి అనే వివరాలను పర్యవేక్షిస్తుంది.

# రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త బంగారం గనులు!



**న్యూఢిల్లీ, అక్టోబర్24:**దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు బంగారు నిల్వల విషయంలో మరోసారి వార్తల్లో నిలిచింది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఆవిష్కరణతో బన్స్‌వారా. దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది. దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు వెలుగుచూసిన అతిపెద్ద బంగారు నిల్వల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం. కంకారియాగారా ప్రాంతంలో బంగారంతో పాటు రాగి, నికెల్, కోబాల్ట్ వంటి ఇతర విలువైన ఖనిజాలు కూడా లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్ని అనుమతులు లభించి, మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే, భారతదేశంలో బంగారం తవ్వకాలు జరిపే అతికొద్ది రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్ కూడా చేరుతుంది. ఇదిలా ఉండగా, గతంలో భుకియా జగ్‌పురా మైనింగ్ బ్లాక్‌ల కోసం ప్రభుత్వం నిర్వహించిన వేలంలో గెలిచిన సంస్థ. అవసరమైన హామీ మొత్తాన్ని జమ చేయడంలో విఫలమైంది. దీంతో ప్రభుత్వం ఆ లైసెన్స్‌ను రద్దు చేసింది.